'విద్యార్థి విజ్ఞాన్ మంథన్' గడువు పొడిగింపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి విజ్ఞాన్ మంథన్‌లో విద్యార్థులను నమోదు చేయడానికి గడువును ఈ నెల 15 వరకు పొడిగించినట్లు ఆ కార్యక్రమ జిల్లా సమన్వయకర్త రేపాక వెంకన్నబాబు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులను ప్రోత్సహించాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

త్వరలో గణేశ్ మణిరత్నానికి అభినందన సభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆసియా క్రీడల్లో విలు విద్య విభాగంలో గణేశ్ మణిరత్నం పలు పతకాలు సాధించారు. ఆయన భారతీయ విద్యాభవన్స్ పూర్వ విద్యార్థి అని ప్రిన్సిపల్ గౌరవ్ శర్మ తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గణేశ్ మణిరత్నాన్ని భీమవరానికి త్వరలో తీసుకొచ్చి అభినందన సభ ఏర్పాటు చేస్తామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -145 రిటైల్ ధర 172 చికెన్ విత్ స్కిన్ - 267 చికెన్ స్కిన్‌లెస్ - 301.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, 166, 177 చికెన్ విత్ స్కిన్ - 300 చికెన్ స్కిన్‌లెస్ - 310.

ఉద్యోగ మేళాలో 233 మంది ఎంపిక

కొలువులు పొందిన వారితో నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో పోటీ తత్వం పెరుగుతున్న తరుణంలో డిగ్రీలు మాత్రమే కాకుండా నైపుణ్యాలను అలవాటు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్, స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల సంయుక్తంగా కళాశాల ఆవరణలో ఉద్యోగ మేళా నిర్వహించి మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సాఫ్ట్‌స్కిల్స్, భావవ్యక్తీకరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిరంతరం పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఇలాంటి ఉద్యోగమేళాలు విద్యార్థులకు నిర్వహిస్తున్నామని.. నిరుద్యోగ యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, హెటిరో ల్యాబ్స్, అపోలో ఫార్మసీ, ఎల్అండ్‌టీ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, మెట్‌లైఫ్, ఆంధ్రా సుగర్స్, దేవీ సీఫుడ్స్ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొనగా 459 యువత పాల్గొన్నారన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన 233 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వారిలో 168మంది స్థానిక మహిళా కళాశాల విద్యార్థినులు ఉన్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మీసుందరీబాయి, ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఎం.కిశోర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీలు భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ప్రారంభం కానున్నాయి. మెన్, ఉమెన్ విభాగాల్లో ఈ నెల 6వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని ఆర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్.జయరాజు, కార్యదర్శి ఇ.సాహిత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రొయ్య వ్యాపారుల రూటే సెపరేటు

● దిగుబడులు బాగుంటే ధర పాతాళానికి.. ● సరకు తక్కువగా ఉంటే ఆకాశానికి..

కలిదిండిలో సాగవుతున్న రొయ్యల చెరువు

కలిదిండి, న్యూస్‌టుడే: రొయ్య ధరలపై కొనుగోలుదారులు, మధ్యవర్తుల పెత్తనం పెరిగిపోతోంది. అదను చూసి రైతుల పొట్ట కొడుతున్నారు. ఎప్పుడు తగ్గించాలో.. ఎక్కడ పెంచాలో.. వారికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. వాళ్లు ఆడే దాగుడు మూతలను అడ్డుకొనే వాళ్లు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అదను చూసి..

ఈ ఏడాది జూన్, జులై నెలల్లో 80 శాతం చెరువుల్లోని రొయ్యలు మంచి కౌంటుకు చేరాయి. అదే సమయంలో వ్యాధులు దాడి చేశాయి. దీంతో అంతకుముందు వరకు 100 కౌంటు కిలో రొయ్యల ధర రూ.270 వరకు పలికింది. ఈ ధరతో ఉన్నంతలో గట్టెక్కుదామని రైతులు అనుకునేలోపు రోజుల వ్యవధిలో రూ.240కి పడేశారు. 50 కౌంటు కిలోకు ఏకంగా రూ.80 తగ్గించేయడంతో నష్టాలు మూట కట్టుకోవాల్సి వచ్చింది.

కౌంటు	06.07.2026	01.10.2026
	(ధర రూ.లో)	
100	240	280
90	250	290
80	270	315
70	280	345
60	290	365
50	310	390

ఎర వేస్తున్నారు..

నష్టాలు భరించలేక రైతులు సాగుకు విరామం ఇద్దామనేకునే సమయంలో ధరలకు రెక్కలు తొడిగి రైతులకు ఎర వేస్తున్నారు. ఆగస్టు రెండో వారం నుంచి రొయ్య పిల్ల వేయడం ప్రారంభించే సమయంలో కిలో రొయ్యల ధరను రూ.280కి పెంచేస్తున్నారు. 60 కౌంటు కిలోకు రూ.75, 50 కౌంటు కిలోకు రూ.80కి చేర్చి ఊరిస్తున్నారు. సరకు ఇచ్చినప్పుడు అదనంగా కూడా మరో రూ.10 ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. కానీ దిగుబడి వచ్చే సరికి ధర మార్చేస్తున్నారు.

నిస్సహాయంగా ఉంటున్నాం

చెరువులో సీడ్ వేసినప్పుడు చాలా ఆశలు కలిగిస్తున్నారు. ఈసారి ఈ ధరలు నిలకడగా ఉంటే పాత నష్టాలు పూడ్చుకోవచ్చనే ధైర్యంతో ముందుకు సాగుతున్నాం. తీరా కౌంటుకు వచ్చే సమయంలో ఆ ఆశలు మాయమైపోతున్నాయి. ఎప్పుడూ ఇదే తంతు. నిస్సహాయంగా ఉండిపోతున్నాం. ధరల స్థిరీకరణపై ప్రభుత్వాలు దృష్టి సారించనంత కాలం కొనుగోలుదారులు, మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట పడదు. **- రాజు, రొయ్యల రైతు, కలిదిండి**

అండర్ 19, 17 క్రికెట్‌లో విద్యార్థుల ప్రతిభ

క్రీడాకారులను అభినందిస్తున్న పెద్దిరాజు, బాలాజీ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం ఎన్ఎస్ఎస్ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థి యర్రంశెట్టి దేవకీనందన్, ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థి మామిడిశెట్టి సూర్య, జానకి జూనియర్ కళాశాల విద్యార్థి వెలిగట్ల దికుష్ అండర్ 19 క్రికెట్‌లో, గౌతమి విద్యార్థి తిరుమాని శరణ్యశ్రీ అండర్ 17లో సత్తా చాటి జిల్లా ఛాంపియన్స్‌గా నిలిచారని బాలాజీ క్రికెట్ అకాడమి కోచ్ వెలిగట్ల బాలాజీ తెలిపారు. స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 2026-27 ఎంపికలో భాగంగా ఏలూరులో నిర్వహించిన ఎంపిక పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చటంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఎన్ఎస్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.పెద్దిరాజు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి క్రీడాకారులను అభినందించారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్లకు 28 మంది ఎంపిక

విజేతలతో నిర్వాహకులు

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని వాసవీ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం అండర్-19 కబడ్డీ జట్ల ఎంపిక పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన బాలురు, బాలికలు సుమారు 150 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. వారిలో ప్రతిభ కనబరిచిన వారిలో బాలికలు 14 మంది, బాలురు 14 మందిని రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపిక చేశారు. వాసవీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ అప్పారావు, ట్రెజరర్ బాలకాశియ్య, వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి ఫెన్సింగ్ ఎంపిక పోటీలను నిర్వహించారు. అండర్-14, 17 బాలబాలికల విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 24 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను భీమవరం ఉప విద్యాశాఖాధికారి నారగన రమేశ్ కొద్దిసేపు తిలకించారు. పోటీలను ప్రధానోపాధ్యాయుడు శనివారపు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పీఎస్ఎన్ మల్లేశ్వరరావు, బాజింకి శ్రీనివాసరావు పి.శ్రీనివాసరావు, బి.రవిప్రసాద్, పి.సూర్యనారాయణ, భూదేవి తదితరులు పర్యవేక్షించారు.

లారీని ఢీకొట్టిన యువకులు

ఒకరు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

లక్ష్మీపురం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ఆసుపత్రికి తరలించినట్లు కృత్తివెన్ను ఎస్సై పైడిబాబు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం నాగిడిపాలేనికి చెందిన తిరుమాని మురళీకృష్ణ(25), తన మిత్రుడు తిరుమాని రామకృష్ణతో కలిసి నిత్యం కూలి పనులకు కృత్తివెన్ను మండలం వస్తుంటారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పనికి వెళ్లి తిరిగి వస్తుండగా లక్ష్మీపురం రంగా బొమ్మ కూడలి దాటిన తర్వాత 216 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో మురళీకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, రామకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మచిలీపట్నం తరలించినట్లు ఎస్సై తెలిపారు. 108కి ఫోన్ చేసి మరో యువకుడిని భీమవరం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మురళీకృష్ణ తాతయ్య సాంబమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఇద్దరికీ వివాహం కాలేదు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.

ఆశలు ఆవిరై.. గుండె బరువై

కాలువలో గల్లంతైన బాలుడి మృతదేహం లభ్యం

తణుకు, న్యూస్‌టుడే: ఒక్కగానొక్క కొడుకు.. భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలుస్తాడని ఎన్నో కలలు గన్న ఆ తల్లిదండ్రులకు తీరని గర్భశోకం మిగిలింది. కాయ కష్టం చేసి కుమారుడ్ని ప్రయోజకుడ్ని చేయాలనుకున్న వారి ఆశలు ఆవిరయ్యాయి. శుక్రవారం ఉదయం కాలువలో గల్లంతైన కొడుకు శనివారం ఉదయం విగత జీవిగా తేలడం చూసిన అమ్మానాన్నలు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇరగవరం మండలం అయినపర్రులో చోటు చేసుకున్న ఈ ఘటన గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసుల కథనం మేరకు కర్ర మోహన్‌రెడ్డి (15) తిరుమల ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గాంధీ జయంతి కారణంగా పాఠశాలకు సెలవు కావడంతో స్నేహితులతో కలిసి వాకింగ్‌కు వెళ్లాడు. ఆ సమయంలో బహిర్భూమికి వెళ్తానని స్నేహితులకు చెప్పి కాలువ సమీపంలోకి వెళ్లాడు. ఇంతలో పెద్ద శబ్దం రావడంతో వెళ్లి చూసేసరికి కాలువలో మునిగిపోవడం గమనించారు. వారికి ఈత రాకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. గాలింపు చేపట్టిన సహాయ బృందాలు శనివారం ఉదయం మృతదేహాన్ని గుర్తించాయి.

మోహన్‌రెడ్డి (పాత చిత్రం)

అనుమానాస్పద మృతిగా కేసు.. కాలువలో పడి మృతి చెందిన బాలుడి మృతి మిస్టరీగా మారింది. శుక్రవారం ఉదయం గల్లంతైన బాలుడు శనివారం ఉదయం అండర్‌వేర్‌తో తేలడం చూసిన పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి మొత్తం దుస్తులు తీయడు కదా? పోనీ ఈతాకు దిగాడనుకుంటే దుస్తులు గట్టుపైన ఉంచాలి. కానీ అవి కనబడలేదు. అసలు ఏం జరిగిందనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. మొదట అదృశ్యంగా నమోదు చేసిన కేసును అనుమానాస్పద మృతిగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎండీ నసీరుల్లా తెలిపారు.

బాబీది సహజ మరణం కాదు.. హత్యే

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరుకు చెందిన ఎల్ఐసీ ఏజెంటు, వడ్డీ వ్యాపారి గ్రంధి బాబీ(76)ది సహజ మరణం కాదు.. అతన్ని దుండగులు హత్య చేశారని పోలీసులు వెల్లడించారు. బాబి భార్య గతంలో మృతిచెందారు. ఆయన కుమారుడు పవన్‌కుమార్ భార్యతో కలిసి హైదరాబాదులో నివసిస్తున్నారు. మూడు నెలల కిందట ఆయన ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పవన్‌కుమార్‌కు సమాచారం అందించారు. ఆయన వచ్చి చూసే సరికి గదిలో బాబీ విగతజీవిగా పడి ఉన్నారు. సహజ మరణంగా భావించి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన వద్ద బంగారు, వెండి వస్తువులు కుదవపెట్టిన వారు తమకు న్యాయం చేయాలని పెద్ద మనుషులు, పోలీసులను ఆశ్రయించారు. దీంతో పవన్‌కుమార్ బాధితులకు తలో కొంత ముట్టజెప్పి సమస్యను పరిష్కరించుకున్నారు. పేరుపాలెంబీచ్‌లో ఇటీవల జరిగిన కొట్లాటకు సంబంధించి నమోదైన కేసు విచారణలో ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. మొగల్తూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు భీమవరానికి చెందిన కొంతమందితో కలిసి అర్ధరాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న బాబిని హత్యచేసి అతని వద్ద ఉన్న భారీ స్థాయిలో వెండి, బంగారు ఆభరణాలు అపహరించుకుపోయినట్లు నిందితులు వెల్లడించినట్లు తెలిసింది. ఈ సంఘటనకు సంబంధించి పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ నెల 15న రాత్రి నలుగురు వ్యక్తులు బాబిని హత్య చేసి ఇంట్లోని సుమారు 400 గ్రాముల బంగారం, ఎనిమిది కిలోల వెండి ఆభరణాలు అపహరించుకుపోయినట్లు కేసు నమోదు చేశామని ఎస్సై జి.వాసు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దొర (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.8895144004,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)తో 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు **లాంఛనంగా స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి** పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 **ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ తిరుమల ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ అద్దాల నాగేశ్వరరావు,** తండ్రి : రామాంజనేయులు, డి.నెం.2-153, అనకోడేరు రోడ్డు, కొమరాడ, పశ్చిమగోదావరి జిల్లా - 534208. **శ్రీ అద్దాల నాగేశ్వరరావు,** తండ్రి : రామాంజనేయులు, డి.నెం.2-153, అనకోడేరు రోడ్డు, కొమరాడ, పశ్చిమగోదావరి జిల్లా - 534208. **శ్రీ మెంటె శ్రీనివాస్,** తండ్రి : వెంకటరావు, డి.నెం.25-9-245/11, డిఎన్ఆర్ కాలేజ్ వెనుక వైపు, రామలక్ష్మి నగర్, పశ్చిమగోదావరి జిల్లా - 534201. **డిమాండ్ నోటీసు తేది: 07-01-2022**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.07-01-2022 నాటికి **రూ.52,12,825/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.29-09-2026 నాటికి **రూ.87,45,127.09 పై + తేది.30.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1652/2019, తేది.29.05.2019 ప్రకారం శ్రీ మెంటె శ్రీనివాస్,తండ్రి : వెంకటరావు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు ఎస్.ఆర్.ఓ, కాళ్ళ మండలం, కొలనపల్లి గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.353/1సి లోని ఎ.0.90 సెంట్లు మొత్తంలో దక్షిణం వైపున ఎ.0.25 సెంట్లు లేదా 1210 చ॥గ॥లు (రోడ్డు కొరకు 184.58 చ॥గ॥లు విడిచిపెట్టబడినది) నికర స్థలం ఏరియా 1025.42 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి ఆకివీడు ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1652/2019, తేది.29.05.2019 ప్రకారం శ్రీ మెంటె శ్రీనివాస్, తండ్రి : వెంకటరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** 25 అ॥ల దారి, **దక్షిణం :** మెస్సర్స్ లక్ష్మి గణపతి ఐస్ ఫ్యాక్టరీ యొక్క భూమి, **పడమర :** వేగేశ్న చిన్న మహాంకాళి గారి భూమి, **ఉత్తరం :** హక్కుదారు (పిల్లా నరసింహారావు) యొక్క మిగిలిన భూమి.
రిజర్వు ధర : రూ.33,00,000/- ధరావత్తు : రూ.3,30,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 **ఋణగ్రహీత(లు) : శ్రీ అడబాల పద్మాజీరావు,** తండ్రి : వీర రాఘవులు, డోర్ నెం.2-190, అడబాల వారి తోట, సీతారామపురం, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534280. **శ్రీ రావి భాస్కరరావు,** తండ్రి : సత్యనారాయణ మూర్తి, డోర్ నెం.1-42/2, సీతారామపురం, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534280. **డిమాండ్ నోటీసు తేది: 03-08-2021**
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.30-07-2021 నాటికి **రూ.58,68,632/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.29-09-2026 నాటికి **రూ.54,63,567.96 పై + తేది.30.09.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.370/2013, తేది.25.02.2013 ప్రకారం శ్రీ అడబాల పద్మాజీరావు, తండ్రి : వీర రాఘవులు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, సీతారామపురం గ్రామం, సీతారామపురం గ్రామ పంచాయితీ ఏరియా, రావి వారి తోట వద్ద ఆర్.ఎస్.నెం.307/2 లోని 2420 చ॥గ॥లు (ఎ.0.50 సెంట్లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.370/2013, తేది.25.02.2013 ప్రకారం అడబాల పద్మాజీ రావు గారికి చెందినది. **హద్దులు : తూర్పు:** అడబాల రామస్వామి గారి ఆస్తి, **దక్షిణం :** అడబాల నాగేశ్వరరావు గారి మిగిలిన ఆస్తి, **పడమర:** ఉమ్మడి దారి (ఈ ఆస్తికి 7'-0" & అడబాల నాగేశ్వరరావు గారి భూమికి 7'-0") అనగా 14'.0" వెడల్పు గల ఉమ్మడి దారి, **ఉత్తరం :** కొండవీటి శ్రీహరి గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.82,76,000/- ధరావత్తు : రూ.8,27,600/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేదీ : 22-10-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 05-10-2026 నుండి 21-10-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com &** టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ **https://baanknet.com** నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 29-09-2026, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ FMCG పై లిమిటెడ్ చాక్లెట్ కంపెనీకి జిల్లాలవారీగా సూపర్ స్టాకిస్ట్స్, సేల్స్ ఆఫీసర్స్ & పట్టణాలవారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 81435 69424.

BUSINESS OFFER

స్త్రీ/పు, చిన్న పెట్టుబడితో మీ ఆఫీస్/ఇంటివద్దే జాబ్ వర్క్ కాంట్రాక్టు పద్ధతిలో ప్యాకింగ్ ఇండస్ట్రీ ప్రారంభించండి! ఫిక్స్‌డ్ మేకింగ్ చార్జెస్/సంపాదన పొందండి! 6309572064

ప్రముఖ లిక్కర్ కంపెనీకి ఈస్ట్, వెస్ట్ జిల్లాల్లో గల 5డిపోలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. మంచి ఆదాయం. Contact: 95425 41552.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీవర్క్స్ ★ 25సం॥ల అనుభవం ★5సం॥ల గ్యారంటీతో వర్క్స్ ★ బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్. 9494002285, 9951607504.

EDUCATION

B.Sc. **నర్సింగ్,** GNM, ఫిజియోథెరపి BPT, B.Pharmacy, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ అడ్మిషన్లకై సంప్రదించండి. రాజారత్న గ్రూప్ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, ✆ 9645266666, 8555997549

FINANCIAL SERVICES

AP & TGలోని అన్ని పరిశ్రమలు/ కంపనీలకు/ బిల్డర్స్ & ఏ వ్యాపారాలకైనా ల్యాండ్స్&బిల్డింగ్స్ పైన 50 కోట్ల వరకు ఫైనాన్స్. మరియు వివాదాస్పద భూములపైన & NPA/OTS ఫైనాన్స్. ✆ 7780674711.

Govt. **ఎంప్లాయిస్‌కు,** రిటైర్డ్ పెన్షనర్స్‌కు సులభ వాయిదా పద్ధతిలో ఫైనాన్స్ ఇవ్వబడును. SBI అకౌంట్‌లో పడేవారికి మాత్రమే. ✆ 72888 75668.

HEALTH & CARE

DENTAL

పంటి నొప్పి/ క్యావిటీ ఉందా? ఇక వాయిదా వద్దు! శంకర్ దంత వైద్యశాల, ఏలూరు. OP ఫీజు ఉచితం. ప్రకటనతో అపాయింట్‌మెంట్. ✆ 998 998 1139.

RHEUMATOLOGY

రుమటాలజిస్ట్
డా॥ ఎ.రామకృష్ణంనాయుడు
MD, DM (Rheumatology, NIMS, HYD)
10-10-2026న (శనివారం) 2 PM to 6 PM వరకు
రాజమండ్రిలో ప్రైమ్ పాత్ ల్యాబ్స్, సిసిసి చానల్ ఎదురుగా, దానవాయిపేట వద్ద
ఫోన్: 94929 41177
మరియు
11-10-2026న (ఆదివారం) కాకినాడలో సేఫ్ హాస్పిటల్ నందు 10 AM to 5 PM వరకు అందుబాటులో ఉంటారు.
ఫోన్: 0884 2383366
94929 41177

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం॥ అనుభవం, 5సం॥ గ్యారంటీ★వాసనలేని, మరకలుపడని బేయర్‌కెమికల్స్ ★ చెదలు, బొద్దింకలనివారణ. 9494002285, 9951607504

INDUSTRY

MACHINERY FOR SALE

MACHINARY FOR SALE
Pulveriser Machine Size-32 Hourly 1 ton capacity (Branded) for Sale alongwith 50 HP slipring motor in good working Condition in Rajahmundry for Sale.
Cont: 99125 67343
90009 93774

PAYING GUEST ACCOMMODATION

Paying guest accommodation for ladies available in a apartment at Eluru. ✆ 9866664484

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీవైష్ణవి రిటైర్‌మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M.పాలెం/ అక్కయ్యపాలెం. ✆ 9666600858

REAL ESTATE

FLAT FOR SALE

3BHK ఫ్లాట్ అమ్మకం. ఈస్ట్ ఫేసింగ్, 1495 Sft, కాత్యాయని ఎలైట్, 2nd ఫ్లోర్, నేషనల్ హైవే ప్రక్కన, Opp డీమార్ట్, తణుకులో. కాంటాక్ట్: 98499 54958. గృహప్రవేశానికి సిద్ధం.

HOUSE FOR SALE

30 Yrs Old East facing house in 300 sq.yards at Kadakatla beside new flyover, Tadepalligudem is ready for sale with all facilities. Cont: 79746 93758.

ఏలూరు- కండ్రికగూడెం భారత్‌గ్యాస్ గొడౌన్ ప్రక్కన 1700 చ॥అ॥ల్లో నిర్మించిన G+1 బిల్డింగ్ అన్నివసతులతో అనువైన ధరతో సంప్ర: ✆ 92466 63199.

తాడేపల్లిగూడెం, గణేష్‌నగర్ పార్క్‌వద్ద సుమారు 130చ॥గ॥ ఈస్ట్‌ఫేసింగ్ బిల్డింగు (ఫినిషింగ్‌లోఉన్నది) అమ్మకమునకుకలదు. బ్యాంక్‌లోన్ సౌకర్యంకలదు. 9849195596.

House For Sale
భీమవరం - SRK కాలేజీ నుండి 500 మీటర్లు మాత్రమే అన్ని వసతులతో ఉన్న ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును (అద్దె నెలకు రూ. 35,000/- వరకు వస్తుంది). వివరాలకు
సెల్: 98710 00826

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

LAND FOR SALE

ఏలూరు జిల్లా, ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదురుగా 9.5 ఎ॥ వ్యవసాయ భూమి, 2 ఏ రోడ్ ఫేసింగ్‌తో పూర్తి నీటి సదుపాయం అమ్మకము. ✆ 70328 08069.

PLOT FOR SALE

Rajamundry-Kolamuru **Plot** for sale 1250 sq.yds, 12 kms from Rajamundry airport . Near: EGYPT Township. Ph: 9154405328, 9849738309, 8309849754.

SITE FOR SALE @ BHIMAVARAM
2904 SQ.YDS East Facing Commercial Site, Two Road Corner, 118 Feet site width faces main highway road, Near Vishnu Engg. College, on the **BHIMAVARAM - TADEPALLIGUDEM** Highway.
✆ 9100559444
9949782825

ఏలూరు - శాంతి నగర్ 4వ రోడ్‌లో 502 గ॥ కార్నర్ బిట్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥: నో బ్రోకర్స్. ✆ 79959 78389, 99634 39556.

తణుకు మున్సిపాలిటీలోని వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కరుటూరి రామయ్య లేఅవుట్‌లో 244.44 చదరపు గజాలు దక్షిణ మొఖం స్థలం అమ్మకానికి కలదు. పొడవు 55 గజాలు, వెడల్పు 40 గజాలు. ✆ 9490750816, 9701112439

300 చదరపు గజాలు స్థలము అమ్మకం. సారధి B.Ed. కాలేజ్‌ప్రక్కన నార్త్‌ఫేసింగ్, మైలవరంరోడ్డు, నూజివీడు. Contact ✆ 89783 66775.

తణుకు మున్సిపాలిటీ పరిధిలో పాలంగి రోడ్డు, చిట్టూరి బాపినీడి గారి ఇంటి ఎదురుగా తణుకు- వేమవరం రోడ్డులో తూర్పు 38 అడుగులు, పడమర 37 అడుగులు, దక్షిణం 99.6 అడుగులు, ఉత్తరం 99.6 అడుగులు, మధ్య ఉత్తరం ఫేసింగ్ గల 420 చదరపు గజాల స్థలము అమ్మకానికి కలదు. ✆ 94907 50816, 97011 12439

తణుకు బైపాస్‌రోడ్ దగ్గర పడమర ఫేసింగ్ 513 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర: 63015 19404, 94907 19336.

90% బ్యాంక్‌లోన్‌తో CRDA & RERA అప్రూవల్ పొందిన వెంచర్ గొల్లనపల్లిలో. VJA వెస్ట్ బైపాస్‌కు 4కి.మీ. 150 చ॥గ॥ల ప్లాట్ 13.9లక్షలు ✆ 70934 49794

తణుకు- డాక్టర్ తేతలి సీతారామయ్యగారి ప్రక్క వీధి గోస్తని కాలువను ఆనుకోని రూపా టవర్స్ ప్రక్కన 333 చ॥గ॥ ప॥ఫే॥ స్థలం అమ్మకం. ✆ 98497 67248, 98851 78945.

LEASE/ RENT

నీలాద్రిపురం గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, రామాలయం ప్రక్కన కమర్షియల్ బిల్డింగ్ దీర్ఘకాలిక లీజు/అద్దెకు అందుబాటులో ఉంది. బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, షోరూములు మరియు ఇతర వ్యాపారాలకు అనుకూలం. వివరాలకు Ph. 77608 88311.

PROPERTY FOR SALE

నిడదవోలుకి సమీపంలో కానూరు గోపవరం రోడ్ మీద 3 ఎకరములు రోడ్ సైడ్ పొలం అమ్మకమునకు కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9032506689

SECOND SALE

భీమవరం ప్రముఖ బేకరి స్వీట్స్ షాపు కౌంటర్స్, ఫ్రిజ్‌లు, టేబుల్స్, కుర్చీలు, బేకరి ఓవెన్స్ ఇంకా ఫర్నీచర్ నాణ్యమైనవి అమ్మకం. ✆ 88866 26276.

JOBS

Nursing Staff with experience B.Sc. Nursing, GNM, ANM, Wanted Nursing incharge with well experience with good salary. Ashok Kidney Center, Bhimavaram, ✆ 93982 32949.

Urgent Vacancy: CRM- 3Posts (M/F) Qul: Degree Must Know MS-Office. Sal:10K-12K+Ince. Job Location: Kothuru, Eluru. ✆ 92467 60655

Wanted Chemist for a reputed Company in Vijayawada. Experience in Industrial Water Treatment Chemicals for RO, Boilers & Cooling Towers Required. Job Role: Sales & Service. ✆ 92484 44500

విజయవాడలోని ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు టిఫిన్ మాస్టర్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 70755 21910.

విజయవాడ, గుంటూరులలో సెక్యూరిటీ Field ఆఫీసర్స్ కావలెను. కనీస జీతం: 30,000/- మరియు అర్హతను బట్టి extra ఇవ్వబడును. సంప్ర ✆ 96525 42277.

రామకృష్ణ ఓల్డేజ్ హోం HYD, VJA కొరకు టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, ఆడ్మిన్స్, అకౌంటెంట్స్ M/F కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం. ✆ 9441381122

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు ఆయాలు,నర్సులు, వార్డ్‌బాయ్స్ కావలెను. జీ: 21-30 వేలు ఇవ్వబడును. Hydలో ✆ 8096770770/9985601234

మెకానికల్ బ్రాంచ్ (ఇంజినీరింగ్/ పాలిటెక్నిక్) చదివిన వారు టీచరుగా చేయుటకు శ్రీ రాఘవేంద్ర ఐటీఐ, భీమవరం నందు కావలెను. ✆ 94408 44990.

రాజమండ్రిలోని ఇంట్లో 24 గంటలు ఉండి ఇంటి పనులన్నీ చేయడానికి మహిళ కావాలి. ✆ 98666 51047

ఏలూరు RR పేట గోసంరక్షణ సమితిలో పని చేయుటకు ఆఫీస్ స్టాఫ్, ట్రాక్టర్ డ్రైవర్ కావలెను. అర్హత, అనుభవం గల వారు సంప్రః ✆ 94414 49016.

సరస్వతి విద్యాలయ్ స్కూల్ కిచెన్‌లో పని చేయడానికి 1 మగ వంట మనిషి కావలెను. సరస్వతి విద్యాలయ్, ప్రత్తిపాడు/ తాడేపల్లిగూడెం, ✆ 96036 45678.

ఏలూరుజిల్లాలో మండలాల వారీగా ఆర్గానిక్ ఎరువులు ప్రమోట్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. డిగ్రీ, Ag.డిప్లొమా, Ag.B.Sc వారు సంప్ర. ఆకర్షణీయమైన కమీషన్ లేదా జీతం ఇవ్వబడును. ✆91219 98277, 77318 25215

మీ ఏరియాలో మార్కెటింగ్ కొరకు మంచి జాబ్ చక్కని వాక్చాతుర్యం బాధ్యత నిజాయితీ గల వారు & మార్కెటింగ్ మేనేజర్ వెంటనే కావలెను. ✆ 73961 10551.

వృద్ధ మహిళ కోసం US వీసా కలిగిన తెలుగు/ కన్నడ లేదా తమిళం మాట్లాడగలిగే మహిళా నానీ కావలెను సంప్ర॥ 9341364040/ 7483243819

హైదరాబాద్ కొంపల్లిలో విల్లాస్‌లో పనిచేయుటకు వాచ్‌మెన్ భార్యాభర్తలు కావలెను. ఉచిత వసతి జీతం ఇద్దరికి కలిపి 23,000/- ✆ 9177738013

నాని (ఆయా): 5 నెలల చిన్న పాపను చుసుకుంటూ వంట చేయుటకు అమెరికా (USA)VISA కలిగిన 45-60సం.ల మహిళ కావలెను. 8019188715(11am-9pm)

పౌల్ట్రీ ఫారమ్స్‌లో పనిచేయుటకు షెడ్ సూపర్‌వైజర్లు కావలెను. (అర్హత:10thపాస్). వివరాలకు: 94910 37194, 94924 86175. చిరునామా: లీలానగర్ గ్రామం, నూజివీడు- విస్సన్నపేట రోడ్డు.

పేరుపాలెం గ్రామంలో చెరువులులో పనిచేయుటకు అనుభవజ్ఞులైన పనివారు కావలెను. వసతి + జీతంః 20,000/-. సెల్: 96667 33109.

ప్లానింగ్ ఆఫీస్ భీమవరంలో పనిచేయుటకు డిప్లమో/ ఇంజినీరింగ్ (Civil) చదివి Auto CAD అనుభవం గల (M/F) వారు కావలెను. ✆ 62816 39896.

ఆఫీస్ అసిస్టెంట్స్ (స్త్రీ/పు), హెల్పర్స్, ఎలక్ట్రిషన్స్ UPS ఇన్వేర్టర్ బ్యాటరీ కంపెనీకి కావలెను. (Qlf: ITI, డిప్లొమా Exp-ఫ్రెష్) అకామిడేషన్ కలదు. Hyd కూకట్‌పల్లి. ✆ 8142509259.

సుఖీభవ హెల్త్ మ్యాగజైన్ మాస పత్రిక సేల్స్ చేయుటకు జిల్లాల వారీగా పేపర్ ఏజెంట్స్‌గా అనుభవం వున్నవారు కావలి. నెలనెలా ఫిక్స్‌డ్ శాలరీ, అలవెన్స్‌లు ఇవ్వబడును. ✆: 79978 89555

వీల్స్ మార్ట్ టూ వీలర్స్ ఫైనాన్స్ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & హెల్పర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్. వసంతమహల్ సెంటర్, ఏలూరు, ✆ 80966 71409.

USA తెలుగుహోమ్ నానికావాలి. USAవీసా ఉన్న నాన్‌వెజ్ బాగాచేసే 45సం॥లోపు మహిళ 2to4Y. వసతి+నెల జీతం:2.5-3లక్షలు.US వాట్సాప్ +1(678)7352002

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో, జీ: 20K ✆9912011499, 9912011899

NICO-BIO హెల్త్ కేర్: ఆక్వాకల్చర్ కంపెనీకి: సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ మేనేజర్లు కావలెను. Fixed జీతం 25వేలు. ఫోన్: 9676026971

SECURITY GUARDS

మంగళగిరి తాడేపల్లి ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్- 70 మంది కావలెను. ఉచిత భోజనం, నివాసం. PF & ESI చేతికి జీతం: 15,000. ✆ 99080 10034.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254